

19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు 8


కార్మికుల షెడ్లలో పేలిన

# వంట గ్యాస్ సిలిండర్లు....

▶▶ లింగంపల్లిలోని 52 అంతస్తుల భారీ బిల్డింగ్ క్యాండియర్ సైట్‌లో.... ▶▶ తప్పిన పెను ప్రమాదం....



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న క్యాండియర్ 52 అంతస్తుల భారీ భవనం కన్స్ట్రక్షన్ సైట్‌లో గురువారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భవనం నిర్మాణానికి పనులు చేసే కార్మికుల కోసం ఏర్పాటు చేసిన షెడ్‌లలో అకస్మాత్తుగా గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. కన్స్ట్రక్షన్ సైట్‌లో నివసిస్తున్న కార్మికుల షెడ్‌లలో ఉన్న సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ శాఖ అధికారులు అప్రమత్తమై మూడు ఫైర్ ఇంజన్లతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. మంటలు ఆర్పే క్రమంలో మరికొన్ని సిలిండర్లు పేలినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం మూడు సిలిండర్లు పేలినట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదం జరిగిన సమయంలో అధిక సంఖ్యలో కార్మికులు విధుల్లో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్, పటాన్‌చెరువు ఫైర్ అధికారులు 3 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదంలో కార్మికులకు సంబంధించిన సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. మిగతా 3లో

క్రిస్టమస్ పండుగ విందు కార్యక్రమాన్ని విజయవంతం చేసి

# ప్రొటోకాల్‌ను తప్పక పాటించాలి

-రాష్ట్ర మంత్రి మహ్మద్ అజహరుద్దీన్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః క్రిస్టమస్ పండుగ విందును రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహిస్తున్నందున,శాఖలవారిగా కేటాయించిన పనులను శరవేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎల్బీ స్టేడియంలో క్రిస్‌మస్ పండుగ విందు కార్యక్రమంనేపథ్యంలో ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో క్రిష్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్,మైనార్టీ సంక్షే శాఖ కార్యదర్శి షఫి ఉల్లా,మైనార్టీ ఫైనాన్స్ వైస్ చైర్మన్ క్రాంతి వెస్లీ,డైరెక్టర్ సి.ఇ.డి. ఎం. షకూర్,జలమండలి ఈ.డి. మయాంక్ మిథల్‌లతోకల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా ఈనెల 20వ తేదిన ఎల్.బి. స్టేడియంలో క్రిస్టమస్ పండుగ విందు సందర్భంగా విందు కార్యక్రమాన్ని చేపట్టనున్నందున అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సమన్వయంతో కల్సి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.కార్యక్రమ నిర్వహణ దయాస్, బారికేడ్‌లు,రాంప్,గ్యాలరీల ఏర్పాటు పక్కగా ఉండాలని,వచ్చే అతిథులకు ఏక్కడ కూడా ఇబ్బంది కలిగేవిధంగా ఉండకూడదని,నిరంతరం విద్యుత్,తాగునీరు,తాత్కలిక మరుగుదొడ్లను ఏర్పాటుతోపాటు సౌండ్ ప్రూఫ్ జనరేటర్‌నుకూడ అందుబాటులో ఉంచాలన్నారు. ఈ పండుగ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు,క్రైస్తవ సోదరులు,సోదరిమణులు సుమారు పదివేలకుపైగా పాల్గొనడం జరుగుతుందన్నారు. పండుగ విందులో తప్పని సరిగ్గా ప్రొటోకాల్‌ను పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో పోలీసుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని,వచ్చే అతిథులకు ఇబ్బంది కలుగకుండా వారికి కేటాయించిన గ్యాలరీవైపు పంపించాలన్నారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం కులగకుండ వచ్చే వాహనాలను ఏప్పటికప్పుడు పార్కింగ్ స్థలాల్లోకి పంపించాలని,స్టేడియంలో శానిటేషన్ పనులుకూడ ఏప్పటికప్పుడు చేపట్టాలని,వంటలు చేసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటూ పలు జాగ్రత్తలు తీసుకుంటూ ఆహార పదార్థాల విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నిరు. డయాస్‌ను అందంగా పూలతో సుందరీకరణ చేపట్టాలని,కార్యక్రమ నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బందికి పాసులు జారీ చేయాలని సంబంధిత శాఖలను నివేదికలు తెప్పించుకోవాలన్నారు. డయాస్ వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్.ఈ.డి. స్క్రీన్స్ ఏర్పాటుతోపాటుమీడియా గ్యాలరీనికూడా చేపట్టాలని అధికారులను సూచించారు. ఎల్‌బి స్టేడియంలో చేపట్టే పనులపై మెడికల్ ,జిహెచ్‌ఎంసి,హెచ్.ఎం.డి.ఏ.,ఆర్. అండ్ బి., విద్యుత్,ఆర్టీసి,ఉద్యాన తదితర శాఖల వారిగా సంబంధిత అధికారులతోకల్సి మంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నల్ల కలెక్షన్లు వాడితే .. జైలుకే!

▶▶ జలమండలి విజిలెన్స్ కొరడా.. 9 మందిపై క్రిమినల్ కేసులు ▶▶ కొత్త రోడ్డు సాకుతో అడ్డదారిలో 15 కనెక్షన్లు.. గుట్టురట్టు చేసిన అధికారులు ▶▶ అనుమతులు లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలో అక్రమ నల్లా కనెక్షన్ల దందాపై జలమండలి ఉక్కుపాదం మోపింది. పైపులైన్ల నుంచి అనధికారికంగా నీటిని తోడేస్తున్న వారిపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ విభాగం కొరడా ఝుళిపించింది. సీతారాం బాగ్ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా అక్రమ కనెక్షన్లు తీసుకున్న తొమ్మిది మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, మిగతా వారికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

అసలేం జరిగిందంటే..

జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం. 4 (రెడ్ హిల్స్) పరిధిలోని సీతారాం బాగ్ లో-లెవెల్ సెక్షన్ ఏరియాలో ఇటీవల జీహెచ్ఎంసీ కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టింది. దీన్నే అదునుగా తీసుకున్న కొందరు స్థానికులు చేతివాటం ప్రదర్శించారు. మిగతా 2లో



# ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : శ్రీనటేశ్వరి ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆధ్వర్యంలో లాస్య వాహిని పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ భాగవతుల సేతురామ్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార గ్రహీత డా.వేదాంతం సత్య నృసింహ శాస్త్రి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 3లో

సూర్య

శుక్రవారం
19 డిసెంబర్ 2025

# అక్రమ నల్ల కలెక్షన్లు వాడితే .. జైలుకే!



**మొదటిపేజీ తరువాయి...** ఆయా ఇళ్లకు ఇప్పటికే అధికారికంగా నల్లా కనెక్షన్లు ఉన్నప్పటికీ.. అత్యాశతో రోడ్డు పనుల మాటున అధికారుల అనుమతి లేకుండా అదనంగా మరో 15 అక్రమ కనెక్షన్లను సొంతంగా వేసుకున్నారు.

మెరుపు దాడులు.. కేసులు నమోదు

పైపులైన్ల నుంచి అక్రమంగా నీటిని వాడుకుంటున్నారన్న సమాచారంతో జలమండలి విజిలెన్స్ బృందం రంగంలోకి దిగింది. తనిఖీల్లో మొత్తం 9 మంది వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా 15 కనెక్షన్లు తీసుకున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ అక్రమ కనెక్షన్లను తొలగించడమే కాకుండా, బాధ్యులైన తొమ్మిది మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

అక్రమార్కులకు హెచ్చరిక..

జలమండలి అనుమతి లేకుండా ఎవరైనా మంచి నీటి లేదా సీవరేజ్ పైపులైన్ కనెక్షన్లు తీసుకుంటే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సమాచారం ఇవ్వండి:

ఎక్కడైనా అక్రమ నల్లాలు, అనధికారిక సీవరేజ్



కనెక్షన్లు మీ దృష్టికి వస్తే వెంటనే జలమండలి విజిలెన్స్ బృందానికి ఫోన్ నెంబర్లలతో : 99899 98100, 99899 87135 సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై కీలక శాఖల సమన్వయ సమావేశం

### పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్-బల్దియా కమీషనర్-జలమండలి ఎం.డి.-హైడ్రా కమీషనర్ ట్రాఫిక్ జాయింట్ సి.పి.లు





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,వర్షాకాలపు సవాళ్లు, ప్రజా భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అధ్యక్షతన గురువారం టిజి ఐసిసిసినందు వివిధ శాఖల ఉన్నతాధికారులతో "కన్వర్జెన్స్" సమావేశ ం నిర్వహించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి,ట్రాఫిక్ పోలీస్,హైదరాబాద్,రాచకొండ,సైబరాబాద్ కమీషనరేట్లు, హైడ్రా,వాటర్వర్క్స్,విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రధాన జంక్షన్లలో రద్దీని తగ్గించేందుకు రోడ్ల మరమ్మతులు,పెండింగ్లోఉన్న జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలవకుండా ఉండేందుకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరడచడంపై చర్చించారు. మలక్పేట్వంటి ప్రాంతాల్లో విజయవంతైన రోబోటిక్ క్లీనింగ్ విధానాన్ని అన్ని వాటర్ లాగింగ్ పాయింట్లవద్ద అమలు చేయాలని నిర్ణయించారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్న బస్ స్టాప్లను రోడ్డు వెడల్పు ఏక్కువగా ఉన్న చోటికి మార్చడం,రోడ్డు మధ్యలో ఉన్న సులభ్ కాంప్లెక్స్లను తొలగించడం ,పాదాచారులకోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంపైకూడా ప్రధానంగా చర్చించారు. నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపచడానికి ఇతర స్థలాల్లో కూడా మల్టీ లెవెల్ పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని, మల్టీ లెవల్ పార్కింగ్ యాప్ను తీసుకురావాలని నిర్ణయించారు. ఈసందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి కమీషనర్ వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలను పునః ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేస్తూ,పోలీస్, మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ప్రసంగిస్తూ వాటర్ బోర్డు,విద్యుత్,ఇతర స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయి అధికారులకు అధికారాలను,బడ్జెట్ను బదిలీ చేస్తామని, దీనివల్ల క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం అవుతాయన్నారు. ప్రతి నెల క్షేత్రస్థాయి సందర్శనలద్వారా 80శాతం సమస్యలు పరిష్కరించవచ్చని, సమస్యలను స్వల్పకాలిక,మధ్య కాలిక,ధీర్ఘకాలిక అని వర్గీకరించి పరిష్కరిస్తామన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరచడానికి మల్టీ లెవెల్ పార్కింగ్ యాప్ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ యాప్ద్వారా వాహనాదారులు తమకు సమీపంలో ఉన్న పార్కింగ్ స్థలాలను సులభంగా గుర్తించే అవకాశం కలుగుతుందన్నారు. హైడ్రా కమీషనర్ ఎ.వి. రంగనాథన్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపుతామని, ఫుట్పాత్లపై ఉన్న ఆక్రమణలను తొలగించడానికి తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. నగర ట్రాఫిక్ జాయింట్ సి.పి. డి. జోయల్ డేవీస్ ప్రసంగిస్తూ నగరంలో ఏదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారంకోసం బస్టాప్ల పునర్ వ్యవస్థీకరణ,సామాన్య ప్రజలకు ,వాహనాదారులకు అంతరాయం కలుగకుండా బస్టాప్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీకి కారణమవుతున్న బస్టాండ్లు రోడ్డు వెడల్లు ఏక్కువగా ఉన్న ప్రదేశాలకు మార్చడంద్వారా సమస్యలను తగ్గించవచ్చున్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రోడ్లపైనే నిర్మించిన సులభ్ కాంప్లెక్స్లవల్ల ట్రాఫిక్కు ఆటంకం కలుగుతుందని,వీటిని గుర్తించి అనువైన ఇతర ప్రదేశాలకు తరలించాలన్నారు. పురానాపూల్,బహదూర్పురా,ఎం.జె.మార్కెట్,మాసబ్ట్యాంక్,బేగంపేట వంటి ప్రదేశాల్లో రోడ్డు మధ్యలో రేలింగ్ లేకపోవడంవల్ల పాదాచారులు,వాహనాదారులు విచ్చలవిడిగా రోడ్డు దాటుతున్నారని, ప్రమాదాలను నివారించడానికి,ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఈ ప్రాంతాల్లో రేలింగ్ను ఏర్పాటు చేయాలన్నారు. ఉస్మానియా ఆసుపత్రితోపాటు నగరంలోని ఇతర స్థలాల్లో ఆటోలను విచ్చలవిడిగా పార్కింగ్ చేయడంవల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందని,ఈ సమసయ పరిష్కారానికి ప్రత్యేక స్థలాలను ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సైబరాబద్ జాయింట్ సి.పి. గజరావు భూపాల్ మాట్లాడుతూ రోడ్డు త్రవ్వకాలు జరిపినపపుడు ప్యాచ్ వర్క్ ఆలస్యం కాకుండా ఉండేందుకు తవ్వకం,మరమ్మతు పనులను ఒకే కాంట్రాక్టర్కు అప్పగించే అంశాన్ని పరిశీలించాలన్నారు. జలమండలి ఎం.డి. ఆశోక్రెడ్డి ప్రసంగిస్తూ నగరంలోని సివరేజ్,డ్రైనేజ్లను ఇంకా అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు చేపట్టినామని, అన్ని శాఖలు కల్సి పనిచేనప్పుడే ట్రాఫిక్,పాద చారుల సమస్యలు తీరుతాయన్నారు. తమ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రధానంగా పట్టణ నివాసితులు స్వీయ స్వచ్ఛతను పాటించాలని,చెత్త,ప్లాస్టిక్ వస్తువులు,పాలిథిన కవర్లు డ్రైనేజీలో వేయడం మానుకోవాలని,ప్రజలందరు కూడా హైదరాబాద్ పట్టణ శుభ్రతపై దృష్టి సారించాలని ఆయన వ క్తలను కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనర్లు,జోనల్ కమీషనర్లు, ట్రాఫిక్ డి.సి.పి.లు, హెచ్.ఎం.డి. ఏ.,జి.సి.ఐ.,కంటోన్మెంట్,వాటర్వర్క్స్,ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీపై స్పష్టత ఇవ్వాలి

### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్





చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారా లేక కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. స్పీకర్ నిర్ణయం ప్రకారం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే, ఈ నెల 21న కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ భవన్లో జరిగే పార్టీ సమావేశానికి బీఆర్ఎస్ కండువా ధరించి హాజరు కావాలని వారు కోరారు. పార్టీ కార్యక్రమాలకు బీఆర్ఎస్ కండువాతో పాల్గొనకపోతే ప్రజలు ఎమ్మెల్యే బీఆర్ఎస్లో ఉన్నారని ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. గాజులరామారం సర్వే నంబర్ 307, శంశిగూడ సర్వే నెంబర్ 57 కు సంబంధించిన భూవివాదాల కారణంగా కాంగ్రెస్లో చేరారని ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. తమపై వచ్చిన ఆరోపణలపై కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు మాదిరిగా విజిలెన్స్ విచారణ కోరుతూ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ప్రజల తీర్పు కోరాలని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామ వెంకట్ రెడ్డి, బొబ్బ నవత రెడ్డి, వాలా హరీష్,మారబోయిన రవి యాదవ్, ఎర్రబెల్లి సతీష్ రావు, శ్రీకాంత్ యాదవ్, నర్సింహ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సనత్నగర్ ఎమాన్యుయేల్ ఎంబీ చర్చిలో ఘనంగా క్రిస్మస్ క్యారల్స్



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్నగర్లోని ఎమాన్యుయేల్ ఎంబీ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని క్రిస్మస్ క్యారల్స్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పాస్టర్ శ్రీనివాస్, పాస్టర్ క్లైమెంట్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో యేసుక్రీస్తు జననాన్ని కీర్తిస్తూ ఆలపించిన గీతాలతో భక్తులను ఆధ్యాత్మిక లోకంలో ముంచెత్తారు. శాంతి, ప్రేమ, మానవత్వం వంటి విలువలను చాటిచెప్పేలా సాగిన ఈ సంగీత విభావరి స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సమాజానికి కరుణ, క్షమ సేవా దృక్పథాన్ని గుర్తుచేస్తుందన్నారు. క్రీస్తు చూపిన మార్గంలో నడవడమే నిజమైన పండుగ అని పేర్కొన్నారు. సంగీత రూపంలో సాగే ఈ క్యారల్స్ చిన్నారులు, యువతలో నైతిక విలువలను పెంపొందిస్తాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మతసామరస్యాన్ని, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని వారు వెల్లడించారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. చర్చి సభ్యులు బెంజమిన్ డబ్బేట,జోషువా,ఎలియాజర్, మోసెస్, డేవిడ్,జాన్సన్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు





**మొదటిపేజీ తరువాయి...** లాస్య వాహిని గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు సంప్రదాయ కళలను కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కూచిపూడి నాట్యంలో శాస్త్రీయత దాగి ఉందన్నారు. 2012 నుంచే సంస్థను స్థాపించి అనేక మంది కళాకారులుగా
తీర్చిదిద్దడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నాట్య గురువు నివేదిత వంగల శిష్యులు ఎం.మనస్విని, ఎస్.విష్ణుప్రియ, కె.అలేఖ్య, సిహెచ్. రిషిత ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీనియర్ లైఫ్ స్టైల్ జర్నలిస్ట్ రమ రావి , కళానిధి మంజు లత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ నగర్ బాప్టిస్ట్ చర్చ్‌లో మిన్నంటిన క్రిస్మస్ సంబరాలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఫిల్మ్ నగర్ దుర్గాభవాని నగర్ లో బాప్టిస్ట్ చర్చ్‌లో గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు అత్యంత వైభవంగా మరియు భక్తిశ్రద్ధలతో జరిగాయి. లోకరక్షకుడైన యేసుక్రీస్తు పుట్టుకను స్మరించుకుంటూ చర్చ్ ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో క్రీస్తు పుట్టుకను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించిన నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అలరించాయి. ఈ వేడుకలో డేవిడ్ జఫన్య పాల్గొని అమూల్యమైన క్రిస్మస్ సందేశాన్ని అందించారు. క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, సహనం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, తోటివారికి సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ అని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. కే . రవికుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో సాగింది. ఈ వేడుకలో ప్రముఖ పాస్టర్ స్వామి దాస్, పాస్టర్ ఇస్సాక్ జాన్సన్, పాస్టర్ మోసెస్, పాస్టర్ రాజపాల్, పాస్టర్ షర్మిల ఈ వేడుకలో చర్చ్ కమిటీ సభ్యులు మరియు విశ్వాసులు పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విందు కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి.

### కార్మికుల షెడ్లలో పేలిన

# వంట గ్యాస్ సిలిండర్లు....

**మొదటిపేజీ తరువాయి...**

యాజమాన్య నిర్లక్ష్యంతోనే ప్రమాదం........ శేరిలింగంపల్లిలో అత్యధిక అంతస్థులతో (50) నిర్మాణాన్ని చేపట్టిన క్యాండియర్ నిర్మాణ సంస్థ, తమ వద్ద పనిచేస్తున్న కార్మికుల జాగ్రత్తను గాలికొదిలేసిందని, ఒకే చోట రేకుల షెడ్లను నిర్మించి వందలాది మందిని ఇరుకు గదుల్లో ఉంచిందని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే చందానగర్‌లో నిర్మాణ కార్మికుల షెడ్లు అగ్నిప్రమాదంలో కాలిబూడిదైన సంఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రాణ నష్టం జరిగితే తప్ప అధికారులు నిర్మాణ సంస్థలపై చర్యలు తీసుకోరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 42 శాతం బిసి రిజరేషన్ల కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలి

### కేంద్ర మంత్రులను కోరిన బిసి నేతలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలని బిసి నాయకులు కోరారు. ఈ మేరకు డిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బిసి నాయకులు కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. మహాధర్నాకు బిసి నేతలతో కలిసి వెళ్లిన అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, కొల్లోజు సురేష్‌చారి, అనంతోజు బ్రహ్మాచారి, కాటపల్లి వీరస్వామి, నయనంపల్లి శ్రీనివాస్, జాజుల భాస్కర్, తాటికొండ శ్రీనివాస్‌చారి, రాజేశ్వరి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు గంగాభవాని, శ్రీ లత తదితరులు గురువారం నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విశ్వకర్మ నాయకులు వారిని శాలువాలతో సత్కరించారు.

# 21న మెగా రక్త దాన శిబిరం

### హాజరు కావాలని కోరుతు సి.ఐ మహేష్‌కు చేపూరి శంకర్ వినతి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన మెగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు వనస్థలిపురం సి.ఐ టి. మహేష్ ను కలిసి కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని వైదేహినగర్ రోడ్ నెంబర్ 3/5 పార్క్‌లో తలసేమియా బాధితుల కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా వారి సహకారంతో నిర్వహించే ఈ రక్త దాన శిబిరంలో యువత, విధ్యార్థి, మేధావులు పాల్గొని రక్తదానం చేయాలని ఈ సందర్భంగా సామాజిక వేత్త చేపూరి శంకర్ కోరారు.

# శ్వాసనాళం చికిత్స విజయవంతం

### - దగ్గు, కళ్లి వచ్చినా శ్వాస ఆడక తీవ్ర ఇబ్బంది - సంక్లిష్ట శస్త్రచికిత్సతో పునరుద్ధరించిన కిమ్స్ వైద్యులు



హైదరాబాద్ , మేజర్ న్యూస్ ప్రతినిధి: అనుకోకుండా జరిగి ప్రమాదంతో దానికి జరిగిన చికిత్సల కారణంగా శ్వాసనాళం సన్న బడిపోయి ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్న ఓ యువకుడికి గచ్చిబౌలిలోని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు శ్వాసనాళాన్ని పునరుద్ధరించి కొత్త జీవితం ప్రసాదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ మినిమల్ ఇన్వేసివ్, రోబోటిక్ సర్జన్, ఆంకో-థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి సి. తెలిపారు. "నగరానికి చెందిన ఓ యువకుడు సుమారు రెండేళ్ల క్రితం అనుకోకుండా ఫినాయిల్ తాగాడు. దాంతో అతడి శ్వాసనాళం బాగా దెబ్బతింది. అతడి ఉదరభాగం నుంచి ఆ పదార్థాలను తొలగించేందుకు పలుమార్లు వరుసగా చికిత్సలు చేశారు. అలా క్రమక్రమంగా అతడి శ్వాసనాళం బాగా సన్నబడిపోయింది. సాధారణంగా 2 సెంటీమీటర్ల వరకు శ్వాసనాళం వ్యాసం ఉండాలి. కానీ ఈ యువకుడికి అది కేవలం 8 మిల్లీమీటర్ల స్థాయికి తగ్గిపోయింది. అలా దాదాపు మూడున్నర సెంటమీటర్ల పొడవు మేర బాగా సన్నబడింది. ఫలితంగా.. అతడికి చాలాసార్లు ఊపిరి ఆడక బాగా ఇబ్బంది పడేవాడు. కొంచెం కళ్లి వచ్చినా అది మధ్యలో ఇరుక్కుపోయి అతడు ఉక్కిరిబిక్కిరి అయిపోయేవాడు. బాగా దగ్గి, అది పోతే తప్ప మళ్లీ ఊపిరి ఆందేది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో అతడు మా ఆస్పత్రికి వచ్చాడు. అతడికి అవసరమైన పరీక్షలన్నీ చేసిన తర్వాత అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి శ్వాసనాళాన్ని పునరుద్ధరించాల్సి ఉంటుందని నిర్ణయించాం. సాధారణంగా పేగులైతే కొంత సాగదీసి, అవసరాన్ని బట్టి కుట్టచ్చు. కానీ శ్వాసనాళం అలా కాదు. బాగా గట్టిగా ఉంటుంది. అందువల్ల దాన్ని ఎక్కువ దూరం సాగదియ్యడం కుదరదు. గరిష్ఠంగా మూడు సెంటీమీటర్ల మేర మాత్రమే సాగదీయగలం. అలాగే, దీనికి కృత్రిమంగా శ్వాసనాళాన్ని అమర్చడం కూడా కుదరదు. ఉన్నదానికే మరమ్మతు చేయాలి. లోపల క్షుణ్నంగా పరీక్షించగా.. దాదాపు మూడున్నర సెంటీమీటర్ల మేర శ్వాసనాళం సన్నబడిపోయి, పనికిరాదని తేలింది. దాంతో దాన్నంతటినీ కత్తిరించి తీసేసి, మిగిలినదాన్ని అత్యాధునిక విధానాలతో కొంత సాగదీసి బాగున్న రెండు భాగాలు కలిపి అతికించాం. దాంతో అతడి శ్వాసనాళం పూర్వస్థితికి చేరుకుంది. ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా మామూలుగా గాలి పీల్చుకుంటున్నాడు. ఇలాంటి శస్త్రచికిత్సలు చేయాలంటే అత్యంత నైపుణ్యం ఉన్న వైద్యులతో పాటు అందుకు అవసరమైన అత్యాధునిక పరికరాలు కూడా అవసరం. ఈ చికిత్సలో సీనియర్ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డా. విజయ్, డా. రామ ఫణీంద్ర సహకారం అందించారు. గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రిలో ఈ సదుపాయాలన్నీ ఉండడంతో అతడి ప్రాణాలు నిలబెట్టగలిగాం" అని వివరించారు.

**IN COURT OF THE HON'BLE XIX ADDL. JUNIOR CIVIL JUDGE CITY COURT AT HYDERABAD**

O.S.No. 5125 OF 2025

Between:

1. Akkenpelly Varalaxmi W/o Akkenpelly vishnumurthy Aged about 65 years Occ: Housewife R/o. H.No. 17-1-383/plot no. 186, Indraprastha Phase-I Saidabad, Hyderabad-500059.
2. Peddapeta nagamani D/o Akkenpelly vishnumurthy Aged about 47 years, Occ: Housewife, R/o. Plot No. 24, Padma Teja Residency, street no.3 Snehapuri colony, New Nagole, Saroornagar, R.R. District.
3. Akkenapally Santhosh Kumar S/o. Akkenpelly vishnumurthy Aged about 46 years, Occ: Business R/o. H.No. 17-1-383/plot no. 186, Indraprastha Phase-I Saidabad, Hyderabad-500059.
4. Sunoji Jyothi D/o. Akkenpelly vishnumurthy Aged about 41 years, Occ: Housewife R/o. plot no. 102, Shilpi Apartment, Lalitha Nagar, Dilsukhnagar, Saroornagar. ..Plaintiffs

AND

1. The ThahasildarSaidabad.
2. All concerned ..Defendants

NOTICE

To,
All concerned ..Defendant No.2

Please take notice that, the plaintiffs filed the above suit for Declaration to declare the plaintiffs as the legal heirs of the deceased Late Akkenpelly Vishnumurthy S/o Sathaiahthe Hon'ble court ordered notice to you by way of paper publicationin the above suit as such the above suit is posted to 09-01-2026 for your appearance and you may appear before the Hon'ble Courton 09-01-2026 At. 10.30 A.M either in person or through an advocate, duly instructed by you with all relevant documents failing which the matter will be decided on merits in your absence.Hence this Notice.

"By Order of the Hon'ble Court"
**RANGA PRAS** ADAdvocate

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, AT: CITY CIVL COURT COMPLEX, HYDERABAD.**

O.S.No. 4338 OF 2025

BETWEEN:

1. SHRI.GANTA RAVI S/o. Late Ganta Narayana , Aged about 36 years, Occ : Pvt Employee, H.No.8-4-369/PN/234, Peddamma Nagar, Borabanda, Hyderabad District - 500 018,
2. SHRI.GANTA SATISH S/o. Late Ganta Narayana , Aged about 34 years, Occ : Pvt Employee, H. No.8-4-369 / PN / 234, Peddamma Nagar, Borabanda, Hyderabad District - 500 018,
3. SHRI.GANTA MURALI KRISHNA S/o. Late Ganta Narayana , Aged about 31 years, Occ : Pvt Employee, H. No.8-4-369 / PN / 234, Peddamma Nagar, Borabanda, Hyderabad District - 500 018, .... Plaintiffs

AND

1. THE MANDAL REVENUE OFFICER, Ameerpet Mandal, Hyderabad District.
2. ALL CONCERNED. ..Defendants

Whereas the above-named plaintiffs have filed the above suit seeking the declaration of legal heirs of Late Ganta Pochamma died on 13.05.2015. There-fore, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10:30 A.M., on 05-01-2026 either in person or through counsel duly instructed if you have any objection. Otherwise, the matter will be heard and decided Ex parte in your absence.

Hence This Notice.
**R. PAVAN KUMAR**
**D. BHANU CHANDER**
**K. RAMANJANEYULU**
Advocates for Plaintiffs
Flat.No.102, Sabitha Apartments, Road No.2, Banjara Hills, Hyd-34.
Cell No.9100353253

# గండిపేట జలాశయంపై ఆందోళన వద్దు.. ఆ నీరు సురక్షితం

**- సోషల్ మీడియా ప్రచారంపై జలమండలి ఎండీ క్లారిటీ - ప్రభుత్వ లోగోతో మోసం.. ట్యాంకర్ సీజ్, యజమాని సహా డ్రైవర్‌పై క్రిమినల్ కేసులు**




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మహానగర దాహార్తిని తీర్చే చారిత్రక ఉస్మాన్ సాగర్ (గండిపేట) జలాశయంలోకి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను పారబోశారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. జలాశయంలోకి ఎలాంటి వ్యర్థాలు కలవలేదని, నగర ప్రజలకు సరఫరా చేసే నీరు పూర్తి సురక్షితంగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

అసలేం జరిగిందంటే..డిసెంబర్ 17న ఉదయం 8 గంటల సమయంలో హిమాయత్ నగర్ సమీపంలోని ఎఫ్.టి.ఎల్ పాయింట్ నంబర్ 428 వద్ద ఒక ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్ (%TG11 T%1833) అనుమానాస్పదంగా సంచరించడాన్ని జలమండలి పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు. జలాశయంలోకి వ్యర్థాలను వదిలేందుకు ప్రయత్నిస్తుండగా అధికారులు అప్రమత్తమై ఆ ట్యాంకర్‌ను పట్టుకున్నారు. విచారణలో డ్రైవర్ రామవత్ శివ నాయక్ (33), హిమాయత్ నగర్ నివాసి నిరంజన్ ఆదేశాల మేరకు ఈ చర్యకు పాల్పడినట్లు అంగీకరించాడు.

ఈ ఘటనను జలమండలి తీవ్రంగా పరిగణించింది. నిందితులపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేయించింది.

సదరు ప్రైవేట్ ట్యాంకర్ యజమానులు అధికారులను, ప్రజలను నమ్మించేందుకు నిబంధనలకు విరుద్ధంగా వాహనంపై హెచ్‌ఎండబ్ల్యూ ఎస్ఎస్ బి (జలమండలి) లోగోను వాడుతున్నట్లు గుర్తించారు.

లి రిజిస్ట్రేషన్ లేదు: ఆ వాహనం జలమండలి బోర్డులో నమోదు కాలేదని అధికారులు తేల్చారు.

ప్రజారోగ్యమే ప్రాధాన్యం.. ఎండీ అశోక్ రెడ్డి వివరణ

ఈ ఘటనపై వస్తున్న పుకార్లపై ఎండీ అశోక్ రెడ్డి స్పందిస్తూ.. "సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం చూసి ప్రజలు ఆందోళన చెందవద్దు. వ్యర్థాలు కలవకముందే మా సిబ్బంది ట్యాంకర్‌ను సీజ్ చేశారు. గండిపేట నుంచి ఆసిఫ్ నగర్, మీరాలం ఫిల్టర్ బెడ్లకు వెళ్లే నీటిని ప్రతి గంటకూ పరీక్షిస్తున్నాం. ఇండియన్ స్టాండర్డ్స్ (%IS%-10500-2012) ప్రకారం నీటి నాణ్యతలో రాజీ పడటం లేదు" అని వివరించారు.

మూడంచెల శుద్ధి ప్రక్రియ..

నగర వాసులకు అందిస్తున్న నీటి సరఫరాలో పటిష్టమైన 'త్రీ-స్టేజ్ క్లోరినేషన్' పద్ధతిని అమలు చేస్తున్నట్లు ఎండీ తెలిపారు.

నీటి శుద్ధి కేంద్రాల (%WTP%) వద్ద..

మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల వద్ద..

చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్.. ఇలా మూడు దశల్లో శుద్ధి చేసి, నీటిలో ఖచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

శాశ్వత పరిష్కారం దిశగా..జంట జలాశయాల చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు రిజర్వాయర్లలో కలవకుండా ఉండేందుకు రెండు వైపులా ఎస్టీపీ ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని ఎండీ వెల్లడించారు. మరో ఆరు నెలల్లో ఇవి పూర్తయితే, ఆ ప్రాంతం నుంచి వచ్చే 100% మురుగునీటిని శుద్ధి చేసే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.తాగునీటి వనరులను కలుషితం చేసే వారిని ఉపేక్షించేది లేదని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జలాశయాల పరిసరాల్లో ఎవరైనా వ్యర్థాలను పారబోస్తుంటే వెంటనే జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వందేళ్ళ సిపిఐ పార్టీకి వందనం ..

**డిసెంబర్ 20న జరిగే సిపిఐ ర్యాలీని జయప్రదం చేయండి**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా ఈ నెల 20న జరిగే ర్యాలీ బహిరంగ సభకు సంబంధించిన కటౌట్ సిపిఐ కార్యాలయం ముందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ టి నరసింహ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది పోరాట వీరులను త్యాగం చేసిన సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా హైదరాబాదులో 20వ తారీకు జరిగే ర్యాలీ బహిరంగ సభలో వేలాదిమంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కార్మికుల రైతుల విద్యార్థి యువజన పక్షాన మహాతరమైన పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించడం జరిగింది. ఈ 100 సంవత్సరాల సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరిగిన పోరాటాలను చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఇప్పటికే దేశవ్యాప్తంగా సంవత్సరం పాటు అనేక సెమినార్లు బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ ఛాయా దేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.నరసింహ, చంద్ర మోహన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్,పడాల నళిని, కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్, బాలకృష్ణ, మహమూద్,నరసింహ, అటుకుల రాజు,బిక్షపతి,భాను తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నాం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీలో రూ.45 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న నూతన పార్కు అభివృద్ధి పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గురువారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. పార్కు అభివృద్ధి పనుల్లో భాగంగా ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో యూజీడీ, సీసీ రోడ్లు, తాగునీటి వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ అన్వర్, కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీవాసులు విజయ్ కుమార్, వీరేందర్, కృష్ణచారి, సోమిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ కన్సల్టెంట్‌గా డాక్టర్ హేమ నళిని నియామకం



అమీర్ పేట,మేజర్ న్యూస్:పిల్లల ఎదుగుదల సమస్యల పరిష్కారం – సమగ్ర సంరక్షణలో తమ నిబద్ధతను చాటుకుంటూ, దివీస్ ఫౌండేషన్‌కు చెందిన 'వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్'నూతన కన్సల్టెంట్ డెవలప్‌మెంటల్ పీడియాట్రీషియన్‌గా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ హేమ నళిని కంద్రును నియమించింది.పీడియాట్రిక్స్, డెవలప్‌మెంటల్ కేర్‌లో మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం కలిగిన ఆమె ఆటిజం, ఏడీహెచ్‌డీ అభ్యాస వైకల్యాలు వంటి న్యూరోడెవలప్‌మెంటల్ సమస్యల నిర్వహణలో విశేష నైపుణ్యం కలిగి ఉన్నారు. ప్రస్తుతం ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరోడెవలప్‌మెంటల్ పీడియాట్రిక్స్ తెలంగాణ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న డాక్టర్ హేమ చేరికతో వర్ణం సెంటర్‌లో ముందస్తు రోగ నిర్ధారణ, సమగ్ర అభివృద్ధి అంచనాలు,మెరుగైన చికిత్సా ప్రణాళికలు అందుతాయని దివీస్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ ప్రమోద్ గద్దం ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# భానుమతి నవల పుస్తకావిష్కరణ




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : భారతంలోని స్త్రీల పాత్రలను కొత్త కోణంలో ఆవిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు . తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన సాహిత్య వారం కార్యక్రమంలో భాగంగా రవీంద్ర భారతి సమావేశ మందిరంలో రూప్ కుమార్ డబ్బీకార్ రాసిన భానుమతి నవల ఆవిష్కరణ సభ తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహారెడ్డి పాల్గొని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వెలుదండ నిత్యానంద రావు

పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతంలో స్త్రీలుకు జరిగిన అవమానాలను, అత్యాచాలను వివరిస్తూ కొత్త పరిశోధనలకు ఈ నవల దారితీస్తుందున్నారు.

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వెలుదండ నిత్యానంద రావు మాట్లాడుతూ.. రచయిత కథ అవసరాన్ని బట్టి పాత్రలను పరిచయం చేస్తాడని పేర్కొన్నారు. వ్యాసునికి ఆ సమయంలో దుర్యోధనుడి భార్య భానుమతి పరిచయం లేదనుకున్నాడు. కానీ వర్తమానంలో రూప్ కుమార్ డబ్బీకార్ నేటి కాలానికి అవసరమని భానుమతి నవల రాశారని తెలిపారు . గతకొన్ని దశాబ్దాలుగా ఎందరో రచయితలు ఆయా కాలాల నియమనిబంధనలను అనుసరించి మార్పులు చేర్పులతో మహాభారతాన్ని రాసుకుంటూ పోయారని ప్రజాస్వామ్యమిక విలువల కోసం ఆయా రచయితలు చేసిన ప్రయోగాలు కనుకనే ఇప్పటికీ అవి ప్రజాదరణ చూరగొంటున్నాయని డా. పులికొండ సుబ్బాచారి అన్నారు. చరిత్ర పరిశోధకులు సంగనభట్ల నర్సయ్య మాట్లాడుతూ. మహాభారతం ఒక ఇతిహాసం. చెడ్డవాని మంచి భార్య భానుమతి అని రచయిత తెలుపాలనుకున్నారు అని వివరించారు. చారిత్రక నవలలు రాసేటప్పుడు ఆ కాలపు పరిస్థితులను అంచనా వేయడంలో పొరపాటు జరగకూడదని వివరించారు. సభా సమన్వయం ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ చేశారు.

# ఆహ్వానం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భాగ్య నగరం కు విచ్చేసిన ఆర్ ఎస్ ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు ముస్లిం మంచ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఇంద్రేష్ కుమార్ ని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, శ్రీనివాస బంగారయ్య శర్మ కలిసారు. 2026 జనవరి లో చీర్యాల, భాగ్య నగరం లో శాస్త్రుల రఘు రామ శర్మ నేతృత్వం లో జరగబోతున్న అతి రుద్ర, మహా చండీ, కోటి కుంకుమార్చన కు ఆయనను ఆహ్వానించారు. డాక్టర్ ఇంద్రేష్ కుమార్ గారు సానుకూలంగా స్పందిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం గురించి ఉంటాయి అని అన్నారు.

## సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సిఫెల్ కాలనీకి చెందిన సురభి వారధి ఫౌండే షన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పేదలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ...ఈ సేవా కార్యక్రమానికి

శోభ ఎలక్ట్రానిక్స్ మల్కాజిగిరి జితేందర్ జైన్‌దాతగా వ్యవహరించారని, రూ 8000 ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. ఆయన తల్లి నార్మల్ విమలాదేవి జైన్ వర్ధంతి సందర్భంగా మన్సురాబాద్ లోని అమ్మదయ కాలనీ స్లమ్ ఏరియాలో నివాసం ఉంటున్న నిరుపేదలకు, వృద్ధులకు 20 సోలాపూర్ దుప్పట్లు పంపిణి చేసినట్లు చెప్పారు. యోగమ్మ, కోటయ్య, జి. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో ఈ సేవా కార్య క్ర మాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.సురభి వారధి ఫౌండేషన్ నేతృత్వంలో కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈసత్ కార్యాలకి దాతలు మరింత ఉత్సాహంగా

ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహా యం అందజేయాలని ఆయన కోరారు. దాతలు అందజేసే ఆర్థిక సహాయం పేదలకు నిత్యావసరాల పంపిణీ, నిరుపేద, నిరాశ్రిత విద్యార్థులకు, వారి భోజనాలకు, బట్టలకు, పుస్తకాలకు, వికలాంగులకు వివిధ రకాల పరికరాల పంపిణీకి, వృద్ధులకు, దీర్ఘకాల రోగుల మందులకు ఉపయోగిస్తామని ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వర రావు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్‌కు ఘన సన్మానం

▶▶ వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చిత్రపురి కాలనీలో వేడుక

▶▶ ముఖ్య అతిథిగా హాజరైన రాజేందర్ నగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్







జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన వి. నవీన్ యాదవ్‌కు చిత్రపురి కాలనీవాసులు, సినీ కార్మికులు ఘనంగా సన్మానం నిర్వహించారు. అధ్యక్షులు – తెలుగు ఫిలిం ఎంప్లాయిస్ యూనియన్, మాజీ అధ్యక్షులు – చిత్రపురి కాలనీ అనిల్ కుమార్ వల్లభనేని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.

గజమాలతో సత్కారం

ఈ కార్యక్రమానికి రాజేందర్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రకాష్ గౌడ్ సమక్షంలో చిత్రపురి కాలనీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, (మాజీ అధ్యక్షులు – తెలుగు సినీ మేనేజర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు పి. ఎస్. దొర సమక్షంలో వేడుక జరిగింది.

ప్రసంగాలు – అభినందనలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అవ్వడం అనేది చిన్న విషయం కాదు. అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికైన వి. నవీన్ యాదవ్‌కు నా హృదయపూర్వక అభినందనలు" అని కొనియాడారు. అనిల్ కుమార్ వల్లభనేని మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ సాధించిన అఖండ విజయంలో చిత్రపురి కాలనీ కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

సన్మాన గ్రహీత ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు, కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన చిత్రపురి కాలనీవాసులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

సాంస్కృతిక సందడిక్రిస్మస్ పండుగను పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థుల భక్తి ఆలాపనలు, యేసుప్రభు కీర్తనలతో కార్యక్రమం ఆధ్యాత్మికంగా మొదలైంది. సినీ పరిశ్రమ ప్రముఖులు వి. చిన్న శ్రీశైలం యాదవ్, వి. వెంకట్ యాదవ్ కూడా ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు.పాల్గొన్న ప్రముఖులుఈ సన్మాన మహోత్సవంలో పెద్దలు చిన్న శ్రీశైలం యాదవ్. చిత్రపురి కమిటీ మెంబర్స్ టి. లలిత, కొంగర రామకృష్ణ ప్రసాద్, అలహరి, బత్తుల రఘు, వేణుగోపాలరావు, డి. రమేష్ బాబు, అనిత నిమ్మగడ్డతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. వచ్చిన అతిథులందరినీ అనిల్ కుమార్ వల్లభనేని శాలువాతో సత్కరించారు.

# విజయవంతంగా ఎఎస్‌టి సూపర్ సింగర్ తొలి ఆడిషన్

హాజరైన తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎఎస్‌టి సూపర్ సింగర్ తొలి ఆడిషన్ విజయవంతంగా ముగిసింది. అగ్రవాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఎఎస్‌టి సూపర్ సింగర్ తొలి ఆడిషన్ నిర్వహించారు. అగ్రవాల్ సమాజ సభ్యుల మధ్య నిర్వహించిన ఈ గీతాల పోటీలో 18 సంవత్సరాల పైబడిన పురుషులు, మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీని రెండు విభాగాలుగా నిర్వహించారు. తొలి ఆడిషన్‌లో ఎంపికైన మొత్తం 35 మంది పోటీదారులు డిసెంబర్ 22న జరగనున్న రెండో ఆడిషన్‌లో తమ గానం ప్రదర్శిస్తారు. ఈ రెండో ఆడిషన్‌లో ఎంపికైన వారు 2026 జనవరి 4న భారతీయ విద్యాభవన్‌లో జరిగే గ్రాండ్ ఫినాలేలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సమాజ ఉపాధ్యక్షుడు రూపేష్ అగ్రవాల్, మంత్రి వికాస్ కేసన్, నిర్వహణ కమిటీ కన్వీనర్ దిలీప్ పంసారీ, సహ కన్వీనర్ మహేంద్ర అగ్రవాల్, అశోక్ జిందాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సమాజ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా కూడా హాజరై, సమాజ బంధువుల కోసం నిర్వహించిన ఈ గీతాల పోటీని ప్రశంసిస్తూ పోటీదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పంకజ్ సంఘీ, శీతల్ రుంగ్టా తదితరులు సహకారం అందించారు

## పీబీ సూర్యనగర్‌లో యుజీడి పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని పీబీ సూర్యనగర్ లో 8 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన యుజీడి పనులను గురువారం కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అప రిష్కృతంగా ఉన్న సమస్యలను కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పరిష్కరించారన్నారు. చాలా ఏళ్ల తర్వాత మా కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందంటూ, కాలనీ అభివృద్ధికి సహకరించిన కార్పొరేటర్ కు ఈ సందర్భంగా వారు కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాండురంగగుప్తా, గోపాల్ గౌడ్, మల్లేశ్వరరావు, మోహన్ రావు, బీరప్ప, శంకర్, సుధాకర్, బిజెపి మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు,సీనియర్ నేత అనిపెద్ది సాయిబాబు, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నేత, శివ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో క్వాంటమ్ ఏఎంసీ కార్యాలయం ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : క్వాంటమ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (క్వాంటమ్ ఏఎంసీ) హైదరాబాద్‌లో నూతన కార్యా లయాన్ని ప్రారం భించింది. ఇది దక్షిణ భారతంలో తమ ఉనికిని బలోపేతం చేసే కీలక అడుగని క్వాంటమ్ ఏఎంసీ సీఈఓ సీమంత్ శుక్లా తెలిపారు. వేగంగా ఎదుగుతున్న తెలంగాణ ఆర్థిక మార్కెట్‌కు మరింత సమీపంగా, పెట్టుబడిదారులకు నాణ్యమైన, విశ్వసనీయ పెట్టుబడి పరిష్కారాలు అందించడమే లక్ష్యమన్నారు. గత మూడు నెలల్లో ఇది కంపెనీ ప్రారంభించిన రెండో కార్యాలయం కాగా, త్వరలో దక్షిణ భారతంలో మరో కార్యాలయం ప్రారంభించనున్నట్లు చెప్పారు.
ఈ సందర్భంగా క్వాంటమ్ అడ్వైజర్స్ ఎండీ %ఽ% గ్రూప్ హెడ్ (ఈక్విటీస్) ఐవీ సుబ్రమణ్యం మాట్లాడుతూ హైదరాబాద్ టెక్నాలజీ, ఆవిష్కరణలు, ఆర్థిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన నగరమన్నారు. ఇక్కడి పెట్టుబడిదారుల అవసరాలకు అనుగుణంగా సరళమైన, పరిశోధన ఆధారిత, దీర్ఘకాలిక పెట్టుబడి అవకాశాలను అందించేందుకు క్వాంటమ్ కట్టుబడి ఉందన్నారు.

## 'సమస్యలు పరిష్కరిస్తాం'-కార్పొరేటర్ పావని



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 22ల క్షలతో చేపట్టిన నూతన సీసీరోడ్డు నిర్మాణ పనులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ పరిశీలించారు. పాత మయూరి థియేటర్‌లేన్‌లో భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్‌మెంట్ నుడి మెయిన్ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ పరిశీలించారు. స్ట్రీట్‌లైట్స్,సీవరే జ్ సమస్యలను స్థానికులు కార్పొరేటర్‌కు వివరించారు.బీజేపీ నేత ఏ.వినయ్‌కుమార్, వి.నవీన్‌కుమార్, రత్నసాయిచంద్, దామోదర్ శ్రీకాంత్, వీఎస్టీరాజు, పి.నర్సింగ్‌రావు, సురేశ్‌రాజు, ఆనందరావు, ఇ.శ్రవణ్‌కుమార్, అశోక్,జ్యోతిరెడ్డి, అంజన,స్థానికులు పాల్గొన్నారు.

## సుభద్రనగర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పోరేటర్ కళ్లెం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సుభద్రనగర్ కాలనీలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ప్రస్తుత పనుల ప్రగతి, నాణ్యత పని తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ దామోదర్‌రావు, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేష్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షులు రామచంద్రరావును మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలో ఎస్ఐఆర్ అమలు అంశంపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా పార్లమెంట్ ప్రసంగంపై నిర్వహించిన ప్రత్యేక చిత్ర ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన చిత్ర ప్రదర్శనను బిజెపి నాయకులతో కలిసి లచ్చిరెడ్డి తిలకించారు.

## మేడిబావి శాఖ గ్రౌండ్‌ను పరిశీలించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మేడిబావి లోని శాఖ గ్రౌండ్‌ను కార్పొరేటర్ సామల హేమ పరిశీలించారు. గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా గ్రౌండ్‌కి వచ్చేవారి సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేశారు. కానీ కొంత మంది ఆకతాయిలు రాత్రి పూట వచ్చి బెంచీలు విరగొట్టారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సామల హేమ గ్రౌండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ఎప్పటికప్పుడు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి ఏ.ఈ. కౌశిక్, బిఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, వేణు గోపాల్, గడ్డం ప్రసాద్, ఓయు రాజు, విజయ, శ్యామ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బా నెట్‌వర్క్ పిఎం వాణి విస్తరణను వేగవంతం చేస్తుంది, ఇది భారతదేశం యొక్క బిలియన్-వినియోగదారుల కనెక్టివిటీ ఆశయానికి ఆజ్యం పోస్తుంది




హైదరాబాద్,మేజర్ న్యూస్ : యుపిఐ చెల్లింపులు, ఆన్‌లైన్ అభ్యాసం, టెలిహెల్త్ , పెరుగుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ద్వారా భారతదేశం యొక్క డిజిటల్ స్వీకరణ వేగవంతం అవుతున్నందున - బలమైన, విశ్వసనీయమైన మరియు సమ్మిళిత ఇంటర్నెట్ యాక్సెస్ అవసరం చాలా కీలకంగా మారింది. ఈ జాతీయ ప్రాధాన్యతకు అడుగు పెట్టడం అనేది భారత ప్రభుత్వ చొరవ యొక్క అత్యంత విజయవంతమైన అమలుదారులలో ఒకటిగా ఉద్భవించిన కమ్యూనిటీ-ఆధారిత బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌ప్లేస్, స్కేలబుల్ విజయాన్ని ప్రదర్శిస్తుంది. వికేంద్రీకృత, కమ్యూనిటీ నేతృత్వంలోని విస్తరణను స్థిరమైన ఆర్థిక నమూనాతో కలపడం ద్వారా, డబ్బా నెట్‌వర్క్ సార్వత్రిక, సరసమైన ఇంటర్నెట్ యొక్క దృష్టిని క్షేత్రస్థాయిలో కొలవగల వాస్తవికతగా మారుస్తోంది, భారతదేశం ఒక బిలియన్ మందికి పైగా ప్రజలను ఆన్‌లైన్‌లోకి తీసుకురావాలనే దీర్ఘకాలిక దృష్టికి దగ్గరగా ఉండటానికి సహాయపడుతుంది.

గత సంవత్సరంలో, డబ్బా నెట్‌వర్క్ తక్కువ సేవలు, అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలలో వేగవంతమైన ఆన్-గ్రౌండ్ అమలును ప్రదర్శించింది, స్థానిక వ్యవస్థాపకులు , కమ్యూనిటీ భాగస్వాముల ద్వారా 73,128 పబ్లిక్ వైఫై హాట్‌స్పాట్‌లను అమలు చేసింది. దీని నెట్‌వర్క్ ఇప్పుడు చెల్లింపులు, పని, విద్య మరియు వినోదం కోసం 243,609 మంది రోజువారీ వినియోగదారులకు సేవలు అందిస్తోంది, 47,540 %టీబీ% బ్యాండ్‌విడ్త్ వినియోగించబడింది, 426,900 యాక్టివ్ హోమ్ పాస్‌లు మరియు 48,650 కొత్త కనెక్షన్ అభ్యర్థనలు ఉన్నాయి. స్థానిక ప్రొవైడర్ల నిమగ్నమైన పర్యావరణ వ్యవస్థ 23,601 హాట్‌స్పాట్‌ల అమ్మకాన్ని సులభతరం చేసింది, ఇది వాణిజ్య సాధ్యత మరియు బలమైన కమ్యూనిటీ స్వీకరణ రెండింటినీ హైలైట్ చేసింది.

2020లో ప్రారంభించబడిన పిఎం వాణి (ప్రధానమంత్రి వైఫై యాక్సెస్ నెట్‌వర్క్ ఇంటర్‌ఫేస్) పబ్లిక్ విస్తరణను వేగవంతం చేయడానికి మరియు స్థానిక వ్యవస్థాపకులు, చిన్న ఐఎస్‌పిటి హాట్‌స్పాట్ ప్రొవైడర్లు, కమ్యూనిటీ నెట్‌వర్క్‌లను శక్తివంతం చేయడానికి రూపొందించిన ఓపెన్, ఇంటర్‌ఆపరబుల్ డిజిటల్ పట్టాలను ఏర్పాటు చేసింది. జాతీయ బ్లూప్రింట్‌ను రూపొందించినప్పటికీ, డబ్బా నెట్‌వర్క్ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ నిర్మాణాన్ని పనిచేసే, స్కేలబుల్ మోడల్‌గా అనువదించడానికి గడిపింది - ముఖ్యంగా సాంప్రదాయ టెలికాం ఆర్థిక శాస్త్రం చారిత్రాత్మకంగా చివరి మైలు బ్రాడ్‌బ్యాండ్‌ను ఆచరణీయంగా ఉంచని ప్రాంతాలలో స్థానిక కేబుల్ ఆపరేటర్లు, హాట్‌స్పాట్ యజమానులు, బ్యాండ్‌విడ్త్ సరఫరాదారులు, హార్డ్‌వేర్ తయారీదారులు మరియు స్థాన భాగస్వాములతో కలిసి పనిచేస్తూ, డబ్బా నెట్‌వర్క్ తక్కువ స్థాయిలో సేవలు అందించే పరిసరాల్లో పిఎం వాణి డెపిన్ కంప్లైంట్ వైఫై మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున విస్తరించడానికి వీలు కల్పించింది. అధిక మౌలిక సదుపాయాల ఖర్చులు, పరిమిత ఫైబర్ వ్యాప్తి మరియు లెగసీ మోడల్‌ల సవాళ్ల కారణంగా సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ నుండి మినహాయించబడిన కమ్యూనిటీలను ఇది అనుసంధానించింది.

## ఎల్లమ్మ కుంట చెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

### తులసి వనం ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రెటరీ శిరీష సత్తూర్




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: స్థానిక ఎల్లమ్మ కుంట చెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ తులసి వనం ఉమెన్స్ వెల్ఫేర్ సెక్రటరీ శిరీష సత్తూరు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు, అందులో భాగంగానే ఈ చెరువు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తులసీవనం కాలనీ వాసులు, జయనగర్, నవోదయ కాలనీ వాసులు, మహిళలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025లో కేఎల్ యూనివర్సిటీ విద్యార్థుల ఘన విజయం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థులు మరోసారి జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025లో విజేతగా నిలిచిన కేఎల్ యూనివర్సిటీ బృందం రూ.1.5 లక్షల నగదు బహుమతిని సొంతం చేసుకుంది. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గ్రామీణ ప్రాంతాల కోసం తక్కువ ఖర్చుతో కూడిన ఆటోమేటెడ్ తరగతి హాజరు వ్యవస్థ సమస్యకు వినూత్న సాంకేతిక పరిష్కారాన్ని రూపొందించి జాతీయ స్థాయి గుర్తింపును దక్కించుకుంది. పంజాబ్‌లోని చండీగఢ్ ఇంజినీరింగ్ కాలేజ్, లాండ్రాన్‌లో నిర్వహించిన జాతీయ ఫైనల్స్‌లో దేశవ్యాప్తంగా 500కు పైగా జట్లు పాల్గొనగా, వాటిని అధిగమించి కేఎల్ యూనివర్సిటీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ విజయం ద్వారా విద్యా రంగంలో సాంకేతిక పరిష్కారాల ప్రాధాన్యతను మరోసారి నిరూపించినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు.




కేఎల్ యూనివర్సిటీకి చెందిన కేఎల్ జీఎన్యూ లినక్స్ యూజర్స్ గ్రూప్ సభ్యులైన బీటెక్ విద్యార్థులు పి. వంశీ కృష్ణ, వరుణ్ శర్మ, వి. జశ్వంత్, మధుహన్ శేఖర్, అంకిత బెహెరా మరియు ప్రభ్సిరత్ కౌర్ ఈ విజేత బృందంలో ఉన్నారు. ఈ బృందానికి డాక్టర్ శ్రీపాత్ రాయ్ కొగంటి మార్గదర్శకత్వం వహించగా, అనుభవాత్మక విద్యా విధానంతో రూపొందిన ఈ ప్రాజెక్ట్ కీలక విజయాన్ని అందించింది.

విజేత పరిష్కారం మరియు ముఖ గుర్తింపు ఆధారిత హైబ్రిడ్ విధానంతో రూపొందించబడింది. దీని ద్వారా హాజరు నమోదు సమయం తగ్గడమే కాకుండా బోధనా సామర్థ్యం మెరుగుపడుతుంది. అలాగే డేటా ఆధారిత మిడ్‌డే మీల్ ప్రణాళికకు మద్దతు, పాత్రల ఆధారిత మొబైల్ యాప్‌లు, డ్యాష్‌బోర్డులు, తల్లిదండ్రులకు ఎస్‌ఎంఎస్ అలర్ట్‌లు వంటి సదుపాయాలు ఇందులో ఉన్నాయి. తక్కువ ఖర్చుతో విస్తరించదగిన విధంగా రూపొందిన ఈ పరిష్కారం ప్రభుత్వ స్థాయి అమలుకు అనుకూలంగా ఉంది.

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025లో కేఎల్ యూనివర్సిటీ నుంచి మొత్తం ఆరు జట్లు జాతీయ ఫైనల్స్‌కు అర్హత సాధించగా, ఇది యూనివర్సిటీకి రెండో జాతీయ స్థాయి విజయం కావడం విశేషం. గతంలో 2022లో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ లేని విద్యార్థులకు ఉపయోగపడే పరిష్కారంతో కేఎల్ యూనివర్సిటీ విజయం సాధించింది. ఈ విజయంపై ఉపకులపతి, రిజిస్ట్రార్, ఎస్ఐహెచ్ ఎస్పీఓసీ డాక్టర్ నరసింహ రాజు మరియు అకాడమిక్ నాయకత్వం వహించిన డాక్టర్ అశ్విన్ కుమార్ విద్యార్థులను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే భవిష్యత్ సిద్ధ పరిష్కారాలకు కేఎల్ యూనివర్సిటీ కేంద్రంగా మారుతోందని వారు పేర్కొన్నారు.

## మాధురి ఇంగువ పుస్తకాలు బుక్ ఫెయిర్‌లో!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం లో జరగనున్న 38వ పుస్తక ప్రదర్శనలో , అమెరికా తెలుగు రచయిత్రి రచయిత్రి డా. మాధురి ఇంగువ నాలుగు నవలలు వజ్రకుండం, మనసిజ, నందు %జం% నందు, మా అమ్మకోసం, మాత్రమే కాకుండా ఇటీవల వెలువరించిన కథల సంపుటి "మధుప్రణీత%శీ%" వేటూరి గీతల పైన వెలువడిన విశ్లేషణాత్మక రచన "వేటూరి గీతామృతం" కూడా అందుబాటులో ఉండనున్నట్లు, తపస్వి మనోహరం ప్రచురణల సంస్థ వ్యవస్థాపకులు కార్తీక్ నిమ్మగడ్డ, రచయిత్రి మాధురి ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీ భారతికి 25 వసంతాలు !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్:శ్రీ భారతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో సినీ సంగీత విభావరి పండుగ వాతావరణంలో సందడిగా చప్పట్ల హెురులమధ్య జరిగింది. శ్రీపాద జిత్ మోహన్ మిత్ర మాధవపెద్ది సత్యం జీవన సాఫల్య పురస్కారం ప్రధానం చేశారు.

చింతలపాటి సురేష్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగింది.మాధవపెద్ది స్మారక పురస్కార గ్రహీతలు వీరే- శశికళా స్వామి బి.విజయ లక్ష్మి జే. రేణుకా ప్రభాకర్ మాధవపెద్ది సూర్య కుమారి- లను ఘనంగా సత్కరించారు.డా. కేవీ రమణా చారి డా. సముద్రాల వేణుగోపాలా చారిమాధవపెద్ది సురేష్ శోభారాణి కొండవీటి శ్రీనివాస్ కిరణ్ కుమార్ రామసత్యనారాయణ కొమాన్దూరి రామా చారి తనికెళ్ల సూర్య మీనాక్షి అతిధులుగా హాజరయ్యారు.శ్రీ భారతి రజితోత్సవ వేడుక ఇది!!

# వేగం జీవితానికి ముప్పు

**-జీవితం నడవాలంటే వేగాన్ని తగ్గించాలి -ఉడుకు రక్తం, దూకుడు తత్వం తాత్కాలికమే -రోడ్ సేఫ్టీ పై కవి సమ్మేళనం నిర్వహిస్తాం -హెల్మెట్ లేకుండా బండి నడపడం ప్రమాదానికి కారణం -జాతీయ తెలుగు సరస్వత పరిషత్ కార్యనిర్వాక అధ్యక్షులు డాక్టర్ కేసిరాజు రాంప్రసాద్**




హైదరాబాద్, మేజర్ న్యూస్:జాతీయ తెలుగు సారస్వత పరిషత్ సభ్యులు - కిమ్స్ సన్ షైన్ అధినేత చైర్మన్, సర్వేజనా ఫౌండేషన్ చైర్మన్ ఎ.వి.గురువారెడ్డి ఆధ్వర్యంలో సర్వేజనా ఫౌండేషన్ వారి ఆహ్వానం మేరకు సంస్థ సీఈవో బి.జనార్ధన్ రెడ్డి రిటైర్డ్ ను కలవడం జరిగింది.వీరు గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పని చేయడం జరిగింది. వేగం జీవితానికి ముప్పు అని, జీవితం పరిగెత్తాలంటే వాహన వేగం తగ్గాలని అతి ఎప్పుడూ ప్రాణాపహరణము అని, మితమే కార్యానికి అనుకూలమని, ఉడుకు రక్తం దుడుకుతనం తగ్గించుకోవాలని, వేగం ప్రమోదం కాదు ప్రమాదం అని రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పాఠశాలల్లో తమ స్టాప్ (సొసైటీ టు ప్రివెంట్ యాక్సిడెంట్స్) ఎస్ టి ఓ పి కార్యక్రమం ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి, రోడ్ సేఫ్టీ రోడ్లు భద్రత మీద కవి సమ్మేళనాలు, హెల్మెట్ వినియోగాలు, వేగ నియంత్రణ కార్యక్రమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ అతిక్రమించకుండా ప్రయాణం చేయడం,ప్రయాణం చేస్తున్నప్పుడు వాహనం నడిపేవారు తమ చరవాణి వినియోగాన్ని నియంత్రించడం లాంటి ఎన్నో కార్యక్రమాల నిర్వహణలో సహకరించడానికి జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అంగీకారం తెలిపింది. ఆన్లైన్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థులను ట్రాఫిక్ సిగ్నల్స్ నియమ నిబంధనల పట్ల అవగాహన పెంచడం, ట్రాఫిక్ నియంత్రణ అవగాహనపై ప్రతిజ్ఞ కార్యక్రమాల ఆవశ్యకతను బి.జనార్ధన్ రెడ్డి తెలపడం జరిగింది. జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడం, అవగాహన కల్పించడం కవులు యొక్క బాధ్యత అని పై కార్యక్రమాలు చేయడానికి తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తామని నిర్వాహకులకు తెలిపారు. సంస్థ తెలంగాణ కార్యదర్శి మరియు సినిమా హీరో శ్రీ చంద్రహాస్ మాట్లాడుతూ సర్వేజనా ఫౌండేషన్ లక్ష్యాలు, నిర్వహణ అద్భుతంగా ఉన్నదని ఇలాంటి కార్యక్రమంలో పాలుపంచుకోవడం తమ గొప్ప అవకాశం గా భావిస్తామని తెలిపారు. సంస్థ సభ్యులు శ్రీ గాయత్రి ఎ.వి.అర్. మూర్తి గారు సర్వేజనా ఫౌండేషన్ ఆదర్శాలను కార్యక్రమాలను అభినందించారు ఈ కార్యక్రమాల నిర్వహణలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేజన ఫౌండేషన్ సిఒఓ ప్రవీణ్ కుమార్ మరియు సిద్ధార్థ రోడ్డు సేఫ్టీ ప్రోగ్రాం మెనేజర్, అనిల్ ప్రోగ్రాం మెనేజర్ పాల్గొన్నారు.

## పరిమితులు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రవీందర్ నగర్‌లో పరిమితులను మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు పరిమితులు నిర్మిస్తున్న ఈ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకురావాలని స్థాని కులు అధికారులను కోరుతున్నారు.

# గాంధీభవన్‌లో కాంగ్రెస్ భారీ ధర్నా నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ తీరుపై నిరసన

## ఖైరతాబాద్ డి.సి.సి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్య నేతలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నేషనల్ హెరాల్డ్ కేసు నెపంతో గత పదేళ్లుగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపిస్తూ ఖైరతాబాద్ డి.సి.సి ఆధ్వర్యంలో నేడు గాంధీభవన్‌లో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సోనియా, రాహుల్‌లపై ఈడీ పెట్టిన కేసులను కోర్టు తప్పుపట్టిన నేపథ్యంలో, కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టారు.పాల్గొన్న ముఖ్య నేతలు
తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ ఈ ధర్నాలో పాల్గొన్నారు. వీరితో పాటు ఖైరతాబాద్ కార్పొరేటర్ మరియు గత ఎన్నికల ఎమ్మెల్యే అభ్యర్థి పి. విజయ రెడ్డి ఈ నిరసన కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు.నిరసనల హోరు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే గాంధీ కుటుంబంపై తప్పుడు కేసులు బనాయించారని, న్యాయస్థానం తీర్పుతో కేంద్రం కుట్రలు బయటపడ్డాయని పేర్కొన్నారు. పదేళ్ల పాటు సాగిన ఈ వేధింపులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతినిధుల భాగస్వామ్యం ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ ప్రతినిధులు, మైనార్టీ మరియు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తరలిరావడంతో గాంధీభవన్ పరిసరాలు నిరసనలతో హోరెత్తాయి.

# గీతంలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతపై జాతీయ సెమినార్ ప్రారంభం

## ముఖ్య అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన డీఆర్ డీవో పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ జి.రామగురు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత వైమానిక దళం సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-ఇండస్ట్రీ-అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు.రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీవో)లో తన 35 ఏళ్ల అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, నిర్మాణాత్మక నిధులు, సహకారం ద్వారా దేశవ్యాప్తంగా రక్షణ ఆధారిత పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడం లో విద్యాసంస్థల కీలక పాత్రను డాక్టర్ రామగురు ప్రముఖంగా ప్రస్తావించారు.అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలలో పురోగతి జాతీయ భద్రత, వ్యూహాత్మక స్వావలంబనకు కీలకమైన స్తంభాలు అని డాక్టర్ రామగురు స్పష్టీకరించారు. స్వదేశీ ఉపగ్రహాలను ప్రయోగించడం నుంచి అధునాతన క్షిపణి, నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేయడం వరకు భారతదేశం యొక్క ప్రయాణంతో సహా, సాంప్రదాయ భూమి, వాయు, నావికా కార్యకలాపాలతో పాటు సైబర్ భద్రత, అంతరిక్ష యుద్ధంతో సహా ఆధునిక యుద్ధ రంగాల గురించి ఆయన వివరించారు. అగ్ని క్షిపణి కార్యక్రమం లో సభ్యుడు డాక్టర్ రామగురు, భారతదేశం యొక్క నిరోధక సామర్థ్యాలు, కౌంటర్-డ్రోన్ వ్యవస్థలు, క్షిపణి రక్షణ చొరవలు, యూఏవీ అభివృద్ధి, స్వదేశీ రక్షణ కార్యకలాపాలతో సహా ఇటీవలి సాంకేతిక విజయాల గురించి మాట్లాడారు. డీఆర్ డీవో-అభివృద్ధి చేసిన సాంకేతికతల విజయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఆత్మనిర్భర్ భారత్ కు అనుగుణంగా వాటిని అనుసంధానించారు. భారతదేశ రక్షణ, అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం లో స్కైరూట్ వంటి ప్రైవేటు స్పేస్ స్టార్టప్ ల పెరుగుతున్న సహకారాన్ని గుర్తించారు. సంకలిత తయారీ, అధునాతన పదార్థాలు, అల్ట్రా-హై-ఆల్టిట్యూడ్ ఆయుధాలు, హైపర్ సోనిక్ వ్యవస్థలు, తీవ్ర పరిస్థితులను తట్టుకోగల అధిక ఉష్ణోగ్రత పదార్థాల వంటి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రంగాలపై దృష్టి సారించే ఐఐటీ హైదరాబాదు యొక్క తొమ్మిది సాంకేతిక ప్రోత్సాహకాలను డాక్టర్ రామగురు వివరించారు. విద్యా సంస్థల పాత్రను నొక్కి చెబుతూ, యూఏవీలు, డ్రోన్లు, క్షిపణి వ్యవస్థలలో ఆవిష్కరణ విద్యా ప్రాం గణాలలో పెంపొందించే ఉత్సుకత, సృజ నాత్మకతతో ప్రారంభమవుతుందని డాక్టర్ రామగురు వ్యాఖ్యానించారు. ధైర్యం, ఊహ,



క్రమశిక్షణ, శ్రేష్ఠతకు నిబద్ధత పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. తన గురువు శ్రీ రవిశంకర్ ను ఉటంకిస్తూ, యువ ఇంజనీర్లు ఊహను క్రమశిక్షణ, స్వేచ్ఛతో సమతుల్యం చేసుకోవాలన్నారు.
సరైన సమయంలో, ఎంతో ఉపయుక్తమైన చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్న గీతంను ఆయన అభినందించారు. విద్య, ఆవిష్కరణలపై దృష్టి పెట్టి, దేశ పురోగతికి అర్థవంతం గా దోహదపడేలా విద్యార్థులను ప్రేరేపించారు.
స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, చర్చాగోష్ఠి కన్వీనర్ ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, సమన్వయకర్త డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ గాంధీ, కెప్టెన్ అంబరీష్, భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ మనోహరన్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావుతో సహా పలువురు విశిష్ట వక్తలు ఈ రెండు రోజుల సెమినార్ లో ఉపన్యసించనున్నారు.

# రసాయన ట్యాంకులో పడిపోయిన కార్మికుడు, తీవ్రంగా ఒళ్లు కాలిపోయి.. ఊపిరి అందని పరిస్థితి

## సంక్లిష్టమైన చికిత్సలతో ప్రాణదానం చేసిన అమోర్ ఆస్పత్రి వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రసాయన ట్యాంకును శుభ్రం చేస్తూ.. ప్రమాదవశాత్తు అందులో పడిపోయి దాదాపు ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఓ ఫ్యాక్టరీ కార్మికుడికి అమోర్ ఆస్పత్రి వైద్యులు సంక్లిష్ట చికిత్సలు చేసి అతడి ప్రాణాలు కాపాడారు. 28 ఏళ్ల వయసున్న బాబూరావు డిసెంబర్ 2వ తేదీన తన పని ప్రదేశంలోనే రసాయన ట్యాంకులో పడిపోయాడు. ఒళ్లంతా తీవ్రంగా కాలిపోయి, రసాయనాల ప్రభావానికి గురై అస్సలు ఊపిరి అందని పరిస్థితిలో ఉన్నాడు. అతడిని అమోర్ ఆస్పత్రికి తీసుకురాగానే అప్పటికే స్పృహలేని పరిస్థితిలో ఉన్నాడు. తీవ్రంగా వాంతులు అవుతూ, ఆహారం శ్వాసనాళంలోకి వెళ్లింది. రసాయనాల ప్రభావం కూడా బాగా ఉంది. ఆస్పత్రికి చేరుకున్న వెంటనే వైద్యులు బాబూరావుకు వెంటిలేటర్ అమర్చారు. ఊపిరి అందకపోవడంతో మెకానికల్ వెంటిలేషన్ మీద పెట్టారు. శ్వాసకోశ వైఫల్యం తీవ్రంగా ఉండటంతో పాటు రసాయన ప్రభావం కారణంగా తక్షణ డీకంటామినేషన్ చికిత్స ప్రారంభించారు. పరీక్షల్లో ఆయనకు 22%-%25 శాతం మేర ద్వితీయశ్రేణి రసాయన కాలిన గాయాలు ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. కాలిన గాయాలకు శస్త్రచికిత్స ద్వారా డీబ్రైడ్‌మెంట్ నిర్వహించి, క్రమం తప్పకుండా గాయాలకు డ్రసింగ్ చేస్తూ వచ్చారు. ఆహార కణాలు శ్వాసనాళంలోకి వెళ్లడం, రసాయన వాయువులు పీల్చడం వల్ల బాబూరావుకు ఆక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ (ఏఆర్‌డీఎస్) ఏర్పడింది. దీంతో వైద్యులు దీర్ఘకాలం వెంటిలేటర్ సహాయం అందించి ఐసీయూలో క్రిటికల్ కేర్ చికిత్సలు చేశారు. పలు విభాగాలకుచెందిన వైద్య నిపుణులు సమన్వయంతో చికిత్స కొనసాగించడంతో బాబూరావు క్రమంగా కోలుకోవడం మొదలైంది. వైద్యులు వెంటిలేటర్ సహాయాన్ని తగ్గిస్తూ ఆయనను విజయవంతంగా దాన్నుంచి బయటకు తీసుకొచ్చారు. చికిత్స సమయం లో తలెత్తిన ఇన్ఫెక్షన్లను కూడా సమర్థంగా నియంత్రించారు. ఆస్పత్రిలోనే ఉండడం, తగిన వైద్య పర్యవేక్షణ కూడా అందడంతో బాబూరావు బాగా కోలుకుని, డిసెంబర్ 13న డిశ్చార్జి అయ్యారు. ఇప్పుడాయనకు అన్నీ బాగున్నాయి. ఈ సందర్భంగా అమోర్ ఆస్పత్రి ఎండీ డాక్టర్ కిషోర్ బి రెడ్డి మాట్లాడుతూ, “ఇలాంటి తీవ్ర ప్రమాదాల్లో అత్యవసర చికిత్సలను వేగంగా అందించడం, అత్యాధునిక క్రిటికల్ కేర్ సదుపాయాలు, అన్నివిభాగాల సమన్వయం కీలక పాత్ర పోషిస్తాయి. రసాయన గాయాలు, ఏఆర్‌డీఎస్ నుంచి బాబూరావు కోలుకోవడం మా వైద్య బృందం అంకితభావాన్ని స్పష్టంగా చూపుతోంది. ఆయనకు మరో జీవితం అందించినందుకు మేము గర్విస్తున్నాం” అని చెప్పారు. ఈ చికిత్సకు క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డాక్టర్ ప్రత్యూష నాయకత్వం వహించారు. అనస్థీషియా నిపుణుడు డాక్టర్ జగదీశ్, పల్మనాలజిస్ట్ డాక్టర్ నారాయణ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ తేజస్వి దాస్ కీలకంగా సేవలందించారు. జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ లింగయ్య, డాక్టర్ రవీంద్ర కూడా సమర్థంగా సహకరించారు. వైద్య అత్యరమైన అత్యవసర పరిస్థితి, వృత్తిపరమైన ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యాధునిక వైద్య సేవలు అందించడంలో అమోర్ ఆస్పత్రి వైద్యబృందం నిబద్ధత మరోసారి రుజువైంది. ఈ కేసులో సాధించిన విజయం ఆస్పత్రి క్రిటికల్ కేర్, పల్మనాలజీ, ప్లాస్టిక్ సర్జరీ బృందాలకు గర్వకారణంగా నిలిచింది.

# నేటి నుండి...హైదరాబాద్ బుక్‌ఫెయిర్!

## 19నుండి 29వరకు ఎన్టీఆర్ స్టేడియంలో పుస్తకాల పండుగ!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 38వ బుక్‌ఫెయిర్ నేటి నుండి(డిసెంబర్19) డిసెంబర్ 29 వరకు 11రోజుల పాటు ఇందిరాపార్కు వద్ద గల ఎన్టీఆర్ స్టేడియంలో బుక్‌ఫెయిర్ నిర్వహించనున్నారు.గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు యాకూబ్ కవి, కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ వాసు,పి.నారాయణరెడ్డి ,కే.బాల్‌రెడ్డి, బి.శోభన్‌బాబు, సురేశ్, మధుకర్, సాంబశివరావు,స్వరాజ్‌కుమార్ పాల్గొన్నారు.మధ్యాహ్నం 1గం.నుండి రాత్రి 9గం.లవరకు ఈ బుక్‌ఫెయిర్ ఉంటుంది. రూ.10ఎంట్రీఫీజు, విద్యార్థులు ఐడీ కార్డుతో వస్తే ప్రవేశం ఉచితం. 367 స్టాల్స్ ఉన్నాయి.17రాష్ట్రాల నుండి 13భాషాల్లో పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు.అందెశ్రీ ప్రాంగణంగా మొత్తం బుక్ ఫెయిర్ ప్రాంగణానికి నామకరణం చేసారు.54పుస్తకావిష్కరణలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.బుక్‌ఫెయిర్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిస్తారని బుక్‌ఫెయిర్ ప్రతినిధులు తెలిపారు.

# మెడికల్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ ధర్నా!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :తెలంగాణ మెడికల్,సేల్స్ రిప్రెసెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉద్యోగభద్రత, పనిగంటలు, వేతనం తదితర అంశాలపై పెద్ద సంఖ్యలో మెడికల్ సేల్స్ రిప్రసెంటేటివ్స్ ఆందోళన నిర్వహించారు. పలు అంశాలపై ఉద్యోగులు చర్చించారు.కొత్త లేబర్ చట్టాలు వల్ల ఉద్యోగులకు కలిగే ప్రమాదాలను యూనియన్ నేతలు వివరించారు.కేంద్రప్రభుత్వం రద్దు చేసిన సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976ను తక్షణం పునుద్ధరించాలని నేతలు కోరారు.సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీర య్య,కార్యదర్శి జే.వెంకటేశ్,తెలంగాణ మెడికల్,సేల్స్ రిప్రెసెంటేటివ్స్ యూనియన్ రాష్ట్రప్రధానకార్యదర్శి సీహెచ్‌భానుకిర ణ్, సీహెచ్ శ్రీధర్,ఐ.రాజు భట్,ఏ.నాగేశ్వరరావు, జి.విద్యాసాగర్, జి.శ్రీనివాస్, దుర్గాప్రసాద్,ఏ.నాగేశ్వరరావు(యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి)పాల్గొన్నారు.

# ఆదం సంతోష్ ఆధ్వర్యంలో చిలకలగూడా కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ ఏర్పాటు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడాలో ఉన్న ప్రసిద్ధకట్ట మైసమ్మ-పోచమ్మ దేవాలయానికి నూతన ఆలయ కమిటీని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ఈ.ఓ. సమక్షంలో నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ కట్టమైసమ్మ పోచమ్మ దేవాలయం చిలకలగూడా ప్రాంతం ప్రజల ఆరాధ్యదైవ స్థానమని, ఆలయ పరిరక్షణతో పాటు సంప్రదాయాలు, ఆచారాలు కాపాడే బాధ్యత కమిటీపై ఉందని పేర్కొన్నారు. నూతన కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించినట్లు తెలపారు. కమిటీ చైర్మన్‌గా గుంటి కృష్ణ సభ్యులుగా అమృత్, శ్రీనివాస్, ధర్మవీర్, టి. కృష్ణ, రవి శంకర్, తిరుమలాపురం రాధా, తిరుమలా చారి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, సందీప్ రాజ్, శిల్పచారి, అనిల్, జగ్గు, అమర్నాథ్ గౌడ్, చందర్, బగ్గు హనుమంత్ రావు, దేవ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ ఆలయ నూతన అధ్యక్షుడు కృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన రవిప్రసాద్ గౌడ్ (బీజేపీ)



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయం చైర్మన్‌గా గుంటి కృష్ణను రెండవసారి రాష్ట్ర దేవాదాయ శాఖ నియమించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

## అధికారిగా కాదు ప్రజా సేవకుడిగా గుర్తింపు పొంది

# మార్పు -గౌరవం తీసుకువస్తే విజయం సాధించినట్టే...

### సివిల్ సర్వీస్ అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ సి.ఎం. భట్టివిక్రమార్క మల్లు..





ప్రజా సేవకుడిగా గుర్తు పెట్టుకోవడంవల్లనే సివిల్ సర్వీసెస్ హోదాకు న్యాయం చేయగలిగినవారుగా నిలిచిపోతారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ అధికారులు 10 వారాల శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టివిక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు,ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి. వైస్ చైర్‌పర్సన్ శాంతకుమారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రతి రోజు కార్యాలయాన్ని వదిలివెళ్ళె ముందు మిమ్ములను మీరు ఒక ప్రశ్న వేసుకోండన, మీ పనిద్వారా ఏవరి జీవితంలో అయినా ఒక మంచి మార్పు,గౌరవాన్ని తీసుకువచ్చిందా అని ప్రశ్నించుకోవాలని,అవును అని సమాధానంవస్తే, ఆ రోజు మీరు ఎంత కఠిన పరిస్థితుల్లో విధి నిర్వహణ చేసిన మీరు విజయం సాధించినట్లేఅని ఆయన పేర్కొన్నారు. నిజాయితీతో సేవ చేయండి,ధైర్యంగా నిర్ణయాలు తీసుకోండి,మానవత్వంతో వ్యవహారించండి, నాయకత్వంతో ముందుకు సాగండి,అని శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు ఆయన సూచించారు. కఠినమైన శిక్షణ కార్యక్రమం ముగిసిపోయి,బాధ్యత వివేకం,విచక్షణ,ప్రజా విశ్వాసంతో కూడిన కొత్త ఆరంభాన్ని అందిస్తుందని, ఆనేక రాష్ట్రాలనుంచి వచ్చిన 203 మంది అధికారులు ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఇక్కడకు మీరంతా ఇంజినీర్లు,వైద్యులు,ఆర్థిక నిపుణులు,న్యాయవాదులు,సాంకేతిక నిపుణులుగా వచ్చారని, ఇక్కడనుంచి అత్యున్నతస్థాయి గుర్తింపు,గౌరవంతో బయటకు వెళ్ళుతున్నారన్నారు. మీ ప్రతిభకు అర్హతలకు ఆనేక అవకాశాలు మీ ముందున్నాయని,ఈ రోజు కేవలం ఆనందపడే కార్యక్రమం మాత్రమే కాదని, ఇక్కడనుంచి బాధ్యతలు,బదిలీలు,క్లిష్టమైన సమస్యలు,ప్రజలకు సంబంధించిన ఫైళ్లు ఉంటాయన్నారు. మీరు సరైన సమయంలో స్పందించాల్సిన అంశాలు ఉంటాయని,విధి నిర్వహణలో మీరు నిర్లక్ష్యంతో తీసుకునే ఒక నిర్ణయం ఒకరి జీవితాన్ని ఏళ్ళపాటు ప్రభావితం చేయగలదని, అందువల్ల నిబద్ధతతో విధి నిర్వహణ చేయాలని ఆయన సూచించారు. పాలనలో ఒత్తిడి, కఠినమైన సందర్భాలు, మానవీయతతో కూడిన నిర్ణయాలు,ప్రజా శ్రేయస్సుకోసం శ్రమించే సందర్భాలు ఉంటాయని, కొన్ని సందర్భాల్లో ప్రశంసలు, విమర్శలుకూడా వస్తాయని,అన్నింటిని ప్రజలకోసమే అన్న భావనతో ముందుకు వెళ్ళాలని ఆయన చెప్పారు. యువ సివిల్ సర్వెంట్స్‌గా అడుగు పెడుతున్న ఈ సమయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వేగవంతంగా అభివృద్ధిని సాధిస్తోందని, మీరు ప్రజా సేవలోకి అడుగుపెడుతున్న ఈ సమయంలో వేగవంతమైన మార్పుల కాల, టెక్నాలజీ పాలన రూపురేఖలను మారుస్తోందన్నారు. సోషల్ మీడియా విజయాలను,తప్పిదాలను రెండింటిని విస్తృతంగా ప్రచారం చేస్తోందని, ప్రపంచ ఆర్థిక వాతావరణం,భౌగోళిక,రాజకీయ పాలకులు ముందస్తు హెచ్చరిక లేకుండా వస్తున్నాయన్నారు. ప్రజలు మరింత సమాచారం కలిగి ఉన్నారని,అదేవిధంగా ప్రశ్నిస్తున్నారు కారణాలపట్ల చాలా అసహనంగా ఉన్నారన్నారని,మీరు నిరంతరం నేర్చుకోవాలని, అవసరమైతే పాత విషయాలను వదలిపెట్టి,ఏప్పటికపపుడు మార్పులకు అనుగుణంగా రూపాంతరం చెందాలని శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు ఆయన హితవు పలికారు. మారుతున్న ప్రపంచంలో మూడు అంశాలు మాత్రం ఏప్పటికి మారకూడదని,చరిత్ర ,నమ్మకత్వం,కరుణ,ఇవి మృధువైన విలువలుకావుఅని,ఒక అధికారి సంపాదించగలిగే అత్యంత కఠినమైన ఆస్తులు ఇవే,సమయంలో కోల్పోవడం కూడా అత్యంత సులభమైనవే అన్నారు. అధికారాన్ని మీరు స్వంతం చేసుకోరు,మీరు దాన్ని నమ్మకంగా నిర్వహిస్తారని,రాజ్యాంగంనుంచి,చట్టంనుంచి చివరికి ప్రజలనుంచి మీరు పౌరులకంటే పైగా ఉంచబడలేదని,విధానం,వాస్తవం మధ్య,రాష్ట్రం,అత్యంత బలహీనమైన పౌరుడిమధ్యమీరు నిలబెటటబడ్డారన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. మీ విజయాన్ని మీరు జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్యతో కొలవాలని, మీరు అక్కడ ఉండడంవల్ల,ఏన్ని జీవితాలు నిశ్శబ్దంగా సులభమయ్యాయో దానితోకొలుస్తారన్నారు. మీరు వేర్వేరు రాష్ట్రాలనుంచి,వేర్వేరు ప్రాంతాలనుంచి,వేర్వేరు నేపథ్యాలనుంచి వచ్చారని,కొంత మంది తెలంగాణకు చెందినవారు,మరికొందరు దేశంలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చినవారు,మీరు వేర్వేరు సేవలను,వేర్వేరు విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా అయినప్పుడు,మహాత్మాగాంధీని సలహా అడిగినప్పుడు,అప్పుడు గాంధీజీ స్పందిస్తూ ఏప్పుడైనా సందేహం వచ్చినప్పుడు ,మీరు చూసిన అత్యంత పేద,బలహీనమైన వ్యక్తిని గుర్తు చేసుకోండని,మీ నిర్ణయం ఆ వ్యక్తికి ఉపయోగపడుతుందా అని మీరే మిమ్ములను ప్రశ్నించుకోండన్నారు.ఉపయోగపడితే అదే సరైన నిర్ణయంగా భావించడండి అంటూ గాంధీజీ ,నెహ్రూకు తగిన సలహా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రసంగిస్తూ ఈ దేశం మీ నుంచి కేవలం పర్ఫెక్షన్ మాత్రమే ఆశించడంలేదని,అంతకంటే ఏక్కువగా మీరుచేసే పనిలో సిన్సియారిటీనికూడా కోరుకుంటుందంటూ యువ సివిల్ సర్వెంట్లకు ఆయన తగిన దిశా,నిర్దేశం చేశారు. గవర్నెన్స్ అంటే కేవలం ఫైళ్లు,నిబంధనలు కాదని, అది ప్రజలతో మమేకమయ్యే ఒక హ్యూమన్ రిలేషన్అని,అధికారం,హోదా,ప్రొటోకాల్స్అన్ని తాత్కలికమని, ప్రజల జీవితాల్లో మీరు తీసుకొచ్చే సానుకూల మార్పు మాత్రమే శాశ్వతమన్నారు. నిర్ణయాలు తీసుకునే సమయంలో సమాజంలోని చిట్టచివరి వ్యక్తిని,నిరుపేదల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. అప్పుడే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికి అందుతాయని, కార్యాలయాలకు మాత్రమే పరిమితంకాకుండా నిత్యం ప్రజలతో మమేకం కావాలని ఆయన ఉద్బోధించారు. ప్రజా సేవలో బాహ్య ఒత్తిళ్ళకంటే అహంకారం,ఉదాసీనత,అవినీతిలాంటి అంతర్గత బలహీనతలే ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. క్లిష్ట పరిస్థితుల్లో స్వీయ నియంత్రణ పాటిస్తూనే, నిజాయితీ,వినమ్రత,ధైర్యం కోల్పోవద్దని, ప్రస్తుత పరిస్థితుల్లో పౌర సేవలు ప్రజల ముంగిటకు చేరాలంటే టెక్నాలజీ వినియోగం అత్యవసరమన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగినపుడే"గుడ్ గవర్నన్స్"సాధ్యమవుతుందని,ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన యువ అధికారులకు సూచించారు.

## జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వక్తృత్వ -వ్యాస రచన పోటీలో విద్యార్థులు పాల్గొనాలి-చీఫ్ రేషనింగ్ అధికారి ఎం. రాజిరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిసెంబరు,24వ జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల వ్యవహారములు,ఆహార,పౌర సరఫరాల శాఖ హైదరాబాద్ జిల్లాలోని పాఠశాలలు,ఇంటర్మీడియేట్ కళాశాల విద్యార్థులకు తెలుగు,ఉర్దూ,ఇంగ్లీషు భాషల్లో వక్తృత్వ ,వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నట్లు చీఫ్ రేషనింగ్ అధికారి ఎం. రాజిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను ఈనెల 20వ తేదిన సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,ఈనెల 22వ తేదిన ప్రభుత్వ సిటీ కాలేజీలో ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు.హైస్కూల్ విద్యార్థులకు కన్‌సుమర్ రైట్స్ యాక్ట్-2019 అనే అంశంపై,కళాశాల విద్యార్థులకు ఈఫిషియంట్ అండ్ స్పీడీ డిస్‌పోసల్ త్రో డిజిటల్ జస్టీస్ అనే అంశంపై పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులందరు అవసరమైన స్టేషనరీ,సంబంధిత ప్రధానోపాధ్యాయుడు జారీచేసిన ఐ.డి. కార్డులతోపాటు పోటీలో పాల్గొనాలన్నారు. ఇతర సమాచారంకోసం అధ్యక్షులు చంద్రశేఖర్,డిసిఐసి,హైదరాబాద్, ల్యాండ్ నెంబర్ 8247808538 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్నహస్తం : ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాక్ కాలనీకి చెందిన సీతాదేవికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,50,000/- ఆర్థిక సహాయం మంజూరైంది.ఈ సహాయానికి సంబంధించిన సీఎంఆర్‌ఎఫ్,ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆపన్నహస్తం నిలుస్తోందని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల రాఘవ రావు, భగత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్-వైస్ చైర్మన్ పదవులకు నామినేషన్ల స్వీకరణ-డి.ఆర్.ఓ.వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఏ.పి.మహేష్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులకు నామినేషన్లను స్వీకరించామని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన బ్యాంక్ చైర్మన్,వైస్ చైర్మన్ పదవులకు నామినేషన్లను స్వీకరించడం జరిగిందన్నారు. చైర్మన్ పదవికి మురళి మనోహర్ పల్లోడ్ నామినేషన్‌ను దాఖలు చేయగా, వైస్ చైర్మన్ పదవికి గోవింద్ నారాయణ్ రాఠి నామినేషన్‌ను దాఖలు చేయడమైందన్నారు. రెండు పదవులకుగాను రెండు నామినేషన్లు వచ్చాయని,ఈ బోర్డులో మరో 12 మంది సభ్యులు ఉంటారని,మార్గదర్శకాలకు అనుగుణంగా చైర్మన్,వైస్ చైర్మన్ పదవులను మిగతా సభ్యుల సమక్షంలో ఏన్నుకోవడం జరుగుతుందని, ఈ ప్రక్రియ అనంతరం అధికారికంగా పేర్లను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఏగ్జిక్యూటీవ్ మేజిస్ట్రేట్ జ్యోతి, డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ అధికారి ప్రసన్న, లా ఆఫీసర్ శ్రీధర్, అసిస్టెంట్ రిజిస్టర్ పి.సుమలత,ఎం.డి. యాఖుబ్,బ్యాంక్ అధికారులు జి. అమర్‌నాథ్,పి. వేణుగోపాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072